నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, జనవరి 1: టీఎస్ఎస్ పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ కమలానగర్, క్రిష్ణనగర్, తులసీ నగర్, ఇందిరానగర్ ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా గురువారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ జి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కమలా నగర్ ఫీడర్ పరిధిలోని క్రిష్ణనగర్, కమలానగర్, శంకర్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు క్రిష్ణనగర్ ఫీడర్ పరిధిలోని గంగానగర్, తులసీనగర్, వెంకటేశ్వరనగర్, మాముకా మండి, క్రిష్టనగర్ పరిసర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు తులసీనగర్ ఫీడర్ల పరిధిలోని తులసీనగర్, గోల్నాక, 6 నంబర్ మెయిన్ రోడ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇందిరా నగర్ ఫీడర్ పరిధిలోని తిలక్‌నగర్ మెయిన్ రోడ్డు, క్రిష్ణారావు ఆసుపత్రి బ్యాక్ సైడ్, ఇందినగర్, తిలక్‌నగర్ బ్రిడ్జి పరిసర పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

కలెక్టరేట్ల ముట్టడికి విద్యార్థులు కదిలిరావాలి

చిక్కడపల్లి, జనవరి 1: రాష్ట్రంలో 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల పీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు 3న జరిగే కలెక్టరేట్లు, ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడికి విద్యార్థుల లోకం కదిలి రావాలని బీసీ విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్ బిల్లులు వందల కోట్లు కూడా చెల్లించడం లేదన్నారు. మూడుడేండ్లుగా స్కాలర్‌షిప్ బిల్లులు చెల్లించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి ఇవ్వడం లేదన్నారు. నాలుగు నెలలుగా విద్యార్థులు ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

ప్రతిఇంటా సంతోషాలు వెల్లి విరియాలి

● ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సత్కరిస్తున్న నాయకులు



ఎమ్మెల్యే తలసానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సనత్‌నగర్‌కు చెందిన పలువురు మహిళలు

బేగంపేట్, జనవరి 1: కొత్త సంవత్సరంలో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లి విరియాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆకాంక్షించారు. బుధవారం వెస్ట్ మారెడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద సనత్‌నగర్ పరిధిలోని వివిధ డివిజన్ల నాయకులు, కాలనీల ప్రజలు తలసానికి పుష్పగుచ్ఛం అందిజేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాక్రమంలో నామన సంతోష్‌కుమార్, బలరాం, సుమిత్‌సింగ్, హరిసింగ్, లలితా జోగిందర్‌సింగ్, బన్సీలాల్ పేట్‌కు చెందిన వెంకటేశంరాజు, వినోద్, శ్రీనివాస్, పాత్రికేయులు, చంద్రశేఖర్, నర్సింగ్‌రావు ఉన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయ కమిటీ మాజీ సభ్యులు గ్రీన్ సిటీ ఎండీ సుబ్బారాజు ఆధ్వర్యంలో రూపొందించిన బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆమ్మవారి నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ ఈవో మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో తలసానిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాంగోపాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, మహేష్‌కుమార్, మహేందర్, అరుణ్‌భట్ ఉన్నారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

చిక్కడపల్లి: లోయర్ ట్యాంక్ బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, ఆలయ చైర్మన్ గోల్కొండ గౌతమకుమార్ పటేల్, కార్యనిర్వాహనాధికారి కె.సాంబశివ రావు, కవాడిగూడ, గాంధీనగర్, ముషీరాబాద్, అడిక్‌మెంట్ డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు వల్లాల శ్యామ్‌యాదవ్, రాకేశ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, సాయికుమార్, నాయకులు, చైన్ల మధు, అరుణ్, రవియాదవ్, అరుణ్, శ్రీను, నర్సింగ్ పాల్గొన్నారు. గాంధీనగర్‌లోని లళిత పరమేశ్వరి ఆలయ పూజలకు ఎమ్మెల్యే గోపాల్, ముఠా జయసింహ హాజరయ్యారు. డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, నాయకులు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, పున్న సత్యనారాయణ, రవిశంకర్‌గుప్తా, గడ్డమీది శ్రీనివాస్, పాశం రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'సాగుబడి' రైతులకు పెద్ద బాలశిక్ష వంటిది

సాగుబడి పుస్తక రచయిత పంతంగి రాంబాబును సన్మానిస్తున్న పలువురు ప్రముఖులు

అమీర్‌పేట్, జనవరి 1: ప్రకృతి వ్యవసాయం చేసేవారికి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేలా తీర్చిదిద్దిన 'సాగుబడి' పుస్తకం రైతులకు పెద్ద బాలశిక్ష వంటిదని వక్తలు అన్నారు. ప్రముఖ వ్యవసాయ రంగ నిపుణుడు పంతంగి రాంబాబు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో చక్కటి ఫలితాలు సాధిస్తున్న రైతుల స్ఫూర్తిదాయక కథనాలతో రూపొందించిన 'సాగుబడి' పుస్తకావిష్కరణ బుధవారం అమీర్‌పేట్‌లో జరిగింది. కేంద్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆవిష్కరించారు. సభకు సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి అధ్యక్షత వహించారు. ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ దాసరి ప్రసాదరావు, జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు రాజా, పలువురు మేధావులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. అధిక రసాయనాల వినియోగం వల్ల దాదాపు 40 శాతం భూములు సాగుకు అంతగా అనుకూలంగా లేకుండా పోయాయని పేర్కొనారు. ఇటువంటి పరిస్థితులను అధిగమించేందుకు సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. రాంబాబు రచించిన సాగుబడి సేంద్రియ వ్యవసాయ విధానాలతో సాధిస్తున్న అద్భుత ఫలితాలను గురించి చక్కగా వివరించారని, సేంద్రియ విధానాలకు మారాలనుకునే రైతులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

పద్మశాలికాలనీలో సహపంక్తి భోజనాలు

ముషీరాబాద్, జనవరి 1: భోలక్‌పూర్ పద్మశాలి కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పద్మశాలి కాలనీలోని 500 కుంటుబాలు అంతా ఏకమై భోజనాలను ఏర్పాటు చేశారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై ఈ సందర్భంగా కాలనీ వాసులకు భోజనాలు వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహపంక్తి భోజనాలు అభినందనీయని, ఐక్యతకు పద్మశాలి కాలనీ నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ నాయకుడు ఎంఎన్ శ్రీనివాసరావు, ముఠా జయసింహ, బింగి నవీన్, పద్మశాలికాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు సుందర్‌పటాలే, ఆర్.ఆంజనేయులు, సొసైటీ నాయకులు శ్రీనివాస్ పటాలే, గోవిందరాజ్, కమల్‌కుమార్‌శర్మ, సుజాత, ఉమ తదితరులు పాల్గొన్నారు.

భోజనాలు వడ్డిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ఓయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఓయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 1: ఓయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, ఇన్సర్మేటికాలను అధికారులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025లో ఓయూకు ఉత్తమ గుర్తింపు దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్‌లో మెరుగైన ర్యాంకును సాధించేందుకు పనిచేద్దామని పిలుపునిచ్చారు. క్యాలెండర్, డైరీలను జనవరి ఒకటో తేదీన ఆవిష్కరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేంద్రనాయక్, ప్రొఫెసర్ స్టీవెన్‌సన్, ప్రెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేశ్ కుమార్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్లు శ్రీనగేశ్, రాజేంద్రనాయక్, శశికాంత్, సీహెచ్ శ్రీనివాసులు, ప్యాట్రిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్

చిక్కడపల్లి, జనవరి 1: భారత రాజ్యంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం నేడు ప్రమాదంలో ఉన్నాయని ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ అన్నారు. బుధవారం లిబర్టీలో ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర వస్తువులు అధిక ధరలు ప్రజల నడ్డి విరిస్తున్నాయని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవాల్సి అవసరం ఉందన్నారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు డాక్టర్ అన్సారీ, విజయ్, నర్సింగ్, యమునాగౌడ్, లక్ష్యనాయుడు, అఫ్సర్ సలాం, జావీద్ షరీఫ్, సుధారాణి, వైశాలి, అజాంబేగ్, రామన్ స్వామి, సురేశ్‌కుమార్, ధర్మేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నతోకట్ట నక్కల బస్తీలోని గడిమైసమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయంలో దాతల సహకారంతో బుధవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, అరుణ్‌యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– బొల్లారం, జనవరి 1:

శ్యామ్ బెనగల్‌కు ఓయూ అధికారుల నివాళి

శ్యామ్ బెనగల్ మృతికి సంతాపంగా మౌనం పాటిస్తున్న ఓయూ అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 1: ఓయూ పూర్వ విద్యార్థి, దిగ్గజ చిత్ర దర్శకుడు, రచయిత శ్యామ్ బెనగల్‌కు ఓయూ అధికారులు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సినీరంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేంద్రనాయక్, ప్రొఫెసర్ స్టీవెన్‌సన్, ప్రెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేశ్ కుమార్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్లు శ్రీనగేశ్, రాజేంద్రనాయక్, శశికాంత్, సీహెచ్ శ్రీనివాసులు, ప్యాట్రిక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

మహా పడిపూజలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ

ముషీరాబాద్, జనవరి 1: భోలక్‌పూర్ దేవునితోట భవానీ శంకర ఆలయం బుధవారం అయ్యప్ప పడిపూజా ఘనంగా జరిగింది. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు అయ్యప్ప స్వాములు పూజల అనంతరం శబరిమలకు బయలుదేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు ముఠా జయసింహ పాల్గొన్ని స్వాములను సత్కరించారు. గురుస్వామి శ్రావణ్‌కుమార్, లలిత్‌కుమార్, ప్రతాప్, మహేష్ స్వామి. హర్షవర్ధన్, నగేష్, బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, శంకర్ గౌడ్, శంకర్‌ముదిరాజ్, ప్రవీణ్ బింగి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

మేడ్చల్, జనవరి 1: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నరేశ్ డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అమిత్ షాను దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అన్నారు. రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలతో బీజేపీ నైజం బయటపడిందన్నారు. అణగారిన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా కలిసి బీజేపీ, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని నమ్మే బీజేపీకి రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించలేదని విమర్శించారు. లండన్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, గౌరవిస్తున్నారన్నారు. విదేశాల్లో అంబేద్కర్‌ను గౌరవిస్తుంటే దేశంలో మాత్రం అవమానించడం హేయనీయమన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు ప్రశాంత్, నర్సింగ్ రావు, కొమురయ్య, నాయకులు చంద్రశేఖర్, లత, నర్సింగ్‌రావు, నర్సింహ, బాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ముషీరాబాద్, జనవరి 1: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెట్ కేటీఆర్‌ను బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆ పార్టీ గ్రేటర్ నేత ఎంఎన్ శ్రీనివాస రావు.

చిక్కడపల్లి: ముషీరాబాద్ బీఆర్ఎస్ మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే పద్మారావును ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అడ్డగుట్ట నాయకులు



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు శుభకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్

సికింద్రాబాద్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

సికింద్రాబాద్, జనవరి 1: నూతన సంవత్సర సందర్భంగా పలువురు నాయకులు సికిందాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టకారాబస్తీలోని ఆయన నివాసానికి నాయకులు తరలి వెళ్లి మొక్కలను బహూకరించారు. అనంతరం పద్మారావును అడ్డగుట్ట నాయకులు ఘనంగ సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు పాలకూర శ్రీనివాస్‌గౌడ్, అమర్ పాల్గొన్నారు.

అమీర్‌పేట్: ఎమ్మెల్యే తలసానిని కలిసి శుభాకాంక్షలు చెబుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లలితా గోపీలాల్ చౌహాన్ దంపతులు, గులాబ్‌సింగ్, హరిసింగ్‌జాదవ్.

చిక్కడపల్లి: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను పలువురు బీఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు బీఆర్ఎస్ మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, వెంకటేశ్, కిరణ్, కళ్యాన్‌నాయక్ పాల్గొన్నారు.

బొల్లారం: రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్‌ను బుధవారం కంటోన్మెంట్ ఆరోవార్డు వాహినినగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల సతీశ్, తదితరులు.

బేగంపేట్: నూతన సంవత్సరం సందర్భంగా ఎంఐఎం నేత అక్బరుద్దీన్‌ను బుధవారం పాత బస్తీలోని ఆయన నివాసంలో కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రాంగోపాల్‌పేట్ డివిజన్ ఎంఐఎం నాయకుడు అశోక్.

కార్మికుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు

హిమాయత్‌నగర్, జనవరి 1: కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధన, పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేయాల ని పలువురు వక్తలు అన్నారు.బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం, ఏఐటీయూసీ ముద్రించిన కొత్త సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, కార్యదర్శి జి.వెంకటేశ్, టీయుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం మాట్లాడారు. కార్మికుల సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన 44 కార్మిక చట్టాలను కేంద్రం సవరించి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని విమర్శించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

వారాసిగూడ గంగపుత్ర సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మెట్టు సాయికుమార్, సంఘం నేతలు తదితరులు

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్య వైశ్య సంఘం నాయకులు

చిలకలగూడలోని సాయిబాబా ఆలయంలో చైర్మన్ సాయిబాబా, తదితరులు

సికింద్రాబాద్, జనవరి 1: నామాలగుండు గంగపుత్ర వెల్ఫేర్ సొసైటీ ఆవరణలో వారాసిగూడ గంగపుత్ర సంఘం నూతన క్యాలెండర్‌ను తెలంగాణ షిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గంగపుత్రులంతా కలిసిమెలిసి ఉండాలన్నారు. ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన పలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు చంద్రగిరి ఎల్లయ్య, ఎర్రబోయిన మల్లేశ్, రాజమల్ల కృష్ణమూర్తి, కంది నారాయణ, పాక గాలేశ్, కట్కూరి అశోక్, గణేశ్, కూర మల్లికార్జున్, నగరపు శ్యాం, గుడిపెల్లి కొమురయ్య, రాచమల్ల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వారాసిగూడ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హైదరాబాద్ పట్టణ మహాసభ అధ్యక్షుడు లక్ష్మణ్‌గుప్తా, క్యాలెండర్ స్పాన్సర్ శ్రీనివాస్‌గుప్తా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గోపారపు రమేశ్, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ క్యాలెండర్..

చిలకలగూడలోని సాయిబాబా సమేత బాలాంజనేయ స్వామి టెంపుల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ చైర్మన్ సాయిబాబా ఆధ్వర్యంలో ఆదివారం చిలకలగూడలోని ఆలయ ప్రాంగణంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.